# గురివింద గింజ విశ్లేషణ -
# కథ చెప్తున్నది ఎవరు?
### (Analyzing Creative Blind Spots - Point of view)

క్రియాత్మక పనులేవైన, ఎప్పుడో ఒక సారి ముందుకు పోమని మారాము చేయడం(writer's' block?), ఒక వేళ ముందుకు వెళ్ళినా, ఆ చేసిన పని బాగా లేకపోవడం జరుగుతూనే ఉంటుంది. ఇది అరుదైన విషయం కాదని అంగీకరించడానికి మన సినిమా క్షేత్రం చూస్తే చాలు. శ్రీధర్, మణి రత్నం ల మొదటి సినిమాలు కలిగించినంత గిలిగింతలు, తరువాతి సినిమాలలో కరువై, సినిమాలే తీయడం తగ్గించేస్తారు. అలానే ఆర్. డి. బర్మన్ లాంటి సంగీత దర్శకుల పాటల కున్న ఆదరణ ఒక కాలం తరువాత అణిగి పోయింది. ప్రజలు కొత్త ఆవిష్కరణల పట్ల మక్కువ చూపెట్టడం ఒక కారణం కావచ్చు.

కానీ రచనలు చేసే వారిలో కథ, కవిత ఏదైనా కానీ తమ పనిలో నిత్య నూతనత్వం పలికిస్తూ, నిలదొక్కు కున్న వారు చాలా మందే ఉన్నారు. ఒక తోక చుక్కలా అలా మెరిసి తెర మరుగున పడిపోయిన వారికి, కల కాలం ప్రజలను రంజింప చేసిన వారికి ఉన్న ముఖ్యమైన తేడా, రెండవ వర్గం కి చెందిన వారు, తరచూ తమ పనులను విశ్లేషిస్తూ, అదివరకే ఆ రంగంలో ఉన్న లబ్ద ప్రతిష్టుల పనులతో, కొత్తగా ఆదరణ పొందుతున్న రచనలతో తమ రచనలు బేరీజు వేసుకొని, కొత్త పుంతలు తొక్క డానికి తమ ప్రయత్నాలు రెట్టింపు చేస్తారు.

ఆ బేరీజు చేసుకోవడానికి మంచి విశ్లేషణ అవసరము. ఇలాంటి ఆలోచనల పుణ్యమానని, నా రచనలు కూడా ఇటీవల, నేను విశ్లేషించడం జరిగింది. ఆ విశ్లేషణ వల్ల వెలువడిన వివరాలు ఇవి.

- 2019 వరకు దాదాపు ముప్పై ఏళ్ల వ్యవధిలో రాసిన కథలు 24 మాత్రమే.
- తరువాతి నాలుగు ఏండ్ల లో (2020-23) రాసిన కథలు 14(దాదాపు 40% మొత్తం కథలు), ఒక నవల. అంతే కాక మొత్తం కథలు, నవల మళ్లీ ఇంగ్లీష్ భాషలో రాయడం జరిగింది.
- గత నాలుగు ఏండ్ల లో ఎక్కువ రాయడానికి కారణం, నా జీవనోపాధి కి స్వస్తి చెప్పి, మొత్తం సమయం రాయడానికి కేటాయించడం ఒకటి అయితే, కథ రాయడంలో కొత్తదనం వెదకడం కూడా మరో ముఖ్యమైన కారణమే.

కథలోని వస్తువు, పాత్ర, వాతావరణం, చెప్పే కోణం, సంఘర్షణ, నాయక, ప్రతి నాయకు(కి) లు, వర్గం(జానర్) లాంటి కథా లక్షణాలలో వ్యత్యాసాలు అధ్యయనం చేయడం, కొత్తదనం రచనలలో తేవడానికి ఉపయోగపడతాయి. నేను వీటిలో కొన్నిటిని నా కథలలో వైవిధ్యము, కొత్తదనము వెదకడానికి ఉపయోగించుకున్నాను. అందులో కథా కోణం, ప్రస్తుత వ్యాసంలో ప్రస్తావిస్తాను.

కథా రచయిత ఒక దర్శకునిగా( అబ్జర్వర్ ) కథ చెప్పడం చాలా కథలలో చూస్తుంటాము. తను చూసిన విషయాలు, మనుష్యులు, సంభాషణలు, చెప్పడంతో బాటు తన అభిప్రాయాలు కూడా రచయిత చెప్పుకుంటూ వస్తాడు. 2019 వరకు వచ్చిన నా కథలలో దాదాపు 50% కథలు ఈ కోవకి చెందినవే.

రచయిత ఇలా, ఫస్ట్ పర్సన్, స్వగతం, స్వగళం లో చెప్పడం రెండు విధాల జరుగవచ్చు. కథలోని పాత్రనే ‘ నేను ‘ అని కథ చెప్ప వచ్చు. లేదా రచయిత, తను రచయిత అని ఒప్పుకుంటూ కథ చెప్ప వచ్చు. ఈ రెండు ప్రయత్నాలు నా కథలలో ఉన్నాయి.

మరో 50% శాతం కథలలో, నేను అంతర్యామి పాత్రలో ఇమిడిపోయి కథలు చెప్పడానికి ప్రయత్నించాను. ఇలా చెప్పడంలో సౌలభ్యం, అన్ని పాత్రల బాహ్యమే కాక, మనో స్థితులను కూడా విశ్లేషించి కథలో జొప్పించ వచ్చును.

ఇలా కాకుండా కథలు మరే విధంగా చెప్పవచ్చు. ఆ కథలకు అలా చెప్పడం వల్ల, కథ మరింత బల పడుతుందా, తేలిపోతుందా అన్న ఆలోచనల వల్ల ఇటీవల కథలలో నేను చేసిన ప్రయోగాలు పంచుకుంటాను.

కథలోని స్త్రీ పాత్రల చేత ‘ నేను ‘ అని కథ నడిపించడం ఆ ప్రయత్నాలలో ఒకటి. అలా చేయడానికి కారణం, తీసుకున్న కథా వస్తువే. స్త్రీ దృక్పథంతో చెప్పితే ఆ కథ మరింత బాగుండడమే కాక, కథ నిజానికి దగ్గరగా ఉంటుందని ఒక ఆశ. కలం పేరు నిర్మల కావడం వల్ల, పాఠకులను పెద్దగా ఇబ్బంది పెట్ట దనుకుంటా. ఇబ్బంది ఉంటే, ఇప్పటికే నేను మగవాడిగా చెప్పిన కథలకు ఉండాలి. ఇలా స్త్రీ పాత్రలు చెప్పిన కథలు పాఠకులు ఆదరించారు కాబట్టి, ఆ ప్రయత్నం లో కొంత కృతకృత్యునయ్యాననుకుంటాను.

మరో ప్రయోగం, మూడు పాత్రలు(భార్య, తండ్రి, స్నేహితుడు) ‘ నేను ‘ అంటూ తమ కథ చెప్పడం. ఆ చెప్పడంలో కథలో లేని కథా నాయకుని పాఠకులే ఊహించుకోగలగడం.

కొన్ని సార్లు, కథ అందరి దృష్టిలో చెప్పాలంటే అంతర్యామి గొంతు మంచి మార్గం అనిపిస్తుంది. కానీ ఒక ఆబ్జర్వర్ గా కథలోని పాత్రలన్నిటిని అనుసరించి, చూసిన పాత్రల మనోభావాలు కాకుండా, చూసింది మాత్రమే చెప్పడం ఎలా? ఈ ప్రశ్నకు, నా కథలలో ఒక కథ కుక్క ద్వారా చెప్పడం, కుక్కకు కూడా కథలో ముఖ్య పాత్ర కల్పించడం, మరో కథలో పుస్తకాలు కథలు చెప్పడంతో, సమాధానం దొరికింది . ఇది కొంత వరకు మేజిక్ రియాలిజం అనవచ్చు. ఈ ప్రక్రియ ప్రాచ్యత భాషలలో లాటిన్ రచయితల నుండి ప్రాచుర్యం పొందినా, భారత దేశాల భాషల కథలన్నిటి లోనూ జంతువులు, చెట్లు, రాళ్ళు మాట్లాడడం ప్రాచీన కాలంలోనే ఉంది.
ఇలా చేయడం వల్ల కథా విషయానికి సంక్లిష్టత (కాంప్లెక్సిటీ), చెప్పడంలో సులభతరము (సింప్లిసిటీ) చేరటమే కాక, కథ లాజికల్ గాను, చెప్పాల్సిన విషయం ఇంకా వక్కాణించి చెప్ప వచ్చు ననిపించింది నాకు.

కథలు రాసేటప్పుడు పాఠకులను ఆలోచింప చేయాలను కొనే రచయితలలో నేనూ ఒకడిని. అలా కథలలో కొండ గుర్తులు (సింబోలిజం), ఆలోచనలు పుట్టి నడవడానికి బ్రెడ్ క్రంబ్స్ తో వంకల, డొంకల వెంబడి ఒక కాలి దారి చూపడం, కథను మరింత గొప్పగా మలుస్తాయి అని నా నమ్మకం. అలాంటి కథలు మొదటి సారి చదివినప్పుడు, ఏదో ఎక్కడో మిస్ అయ్యామని మరో సారి, కొన్ని సార్లు పలు మార్లు చదివింప చేస్తాయి. అలా చదివిన ప్రతీ సారీ పాఠకుడుని, తృప్తి, సంతోషం నా కథలు కల్పించ గలిగితే, కథలు అలా రాసి నందుకు నాకు ఫలితం దక్కి నట్లే.

ఈ విశ్లేషణ వల్ల ఇంత వరకు ‘ నువ్వు ‘ సెకండ్ పర్సన్ కథలు రాయ లేదని అర్థం అయ్యింది. దాని వల్ల నష్ట మేమీ లేకున్నా, రచయితగా అది ఒక అధిరోహించని శిఖరం లాగానే కనపడుతుంది. అలాంటి లోట్లు గుర్తించడం, భవిష్యత్తు లో అలాంటి కథలు రాయడానికి స్ఫూర్తి పొందడం కూడా ఈ విశ్లేషణ వల ఒరిగిన లాభమే.

నేను చెప్పిన అంశాల వల్ల క్రోడీకరించిన,  నా కథల పట్టిక అనుబంధం లో ఇచ్చాను.  2023 లో విడుదల చేసిన 'సైబీరియన్ క్రేన్స్' లో 2019 వరకు నేను రాసిన ఇండియా, అమెరికా కథలు ఉన్నాయి.  తరువాత వచ్చిన కథలన్నీ 'మధురవాణి', 'కౌముది' వెబ్జైన్ పత్రికల పాత సంచికలలో (2020-2023) లో దొరుకుతాయి.

కథలకు అవసరమైన కథా వస్తువు, పాత్రలు మొదలైన అంశాల పైన కూడా కొత్త పుంతలు తొక్కాలని ప్రయత్నించాను, ప్రయత్నిస్తున్నాను. ఆ ప్రయత్నాలు, వాటి విశ్లేషణల గురించి మరో వ్యాసంలో కలుద్దాము.


***

# కథల పట్టిక


| Story | Timeline | | |
|---|---|---|---|
| | Year | # Stories | Cumulative stories |
| Adugulona Adugu Vesi | 1986 | | |
| Tragedy of Errors | 1986 | | |
| Siberian Cranes | 1986 | 3 | 3 |
| Nenu Navaaru | 1990 | | |
| Punching Bag | 1990 | 2 | 5 |
| Guruvenamaha | 1991 | | |
| Kovotti Deepam | 1991 | | |
| Indian Book of World Records | 1991 | 3 | 8 |
| Dancing Bees | 1992 | | |
| Loguttu | 1992 | 2 | 10 |
| Amalner (Badyachi) | 1993 | 1 | 11 |
| Ekkadi Nunchi | 2004 | 1 | 12 |
| Rest Area Stories - Spoon River | 2007 | 1 | 13 |
| Gamyam Leni Prayanaalu | 2009 | | |
| Akhilam Madhuram | 2009 | | |
| Tweet Tweet | 2009 | | |
| Surprise Party | 2009 | 4 | 17 |
| Hamsa Geethikalu | 2016 | | |
| Bhale manchi chowka beram | 2016 | 2 | 19 |
| Gurthimpu | 2017 | | |
| Vasudaika | 2017 | 2 | 21 |
| Iru-ma | 2018 | | |
| Kolabadda | 2018 | 2 | 23 |
| Marapurani Roju | 2019 | 1 | 24 |
| Dorian-Dhooriyan | 2020 | | |
| Goda | 2020 | 2 | 26 |
| Devaki Suthudu | 2021 | | |
| Manusuna Manasai | 2021 | | |
| Evaru Enduku | 2021 | 3 | 29 |
| Dharavaahika Hatyalu | 2022 | | |

| | | | |
|---|---|---|---|
| Antu Mokka | 2022 | | |
| Baata Leni Baatasaari | 2022 | | |
| Uber Driver | 2022 | 4 | 33 |
| Agneyavaadi | 2023 | | |
| A-mara lokam | 2023 | | |
| Vaa-nijyam | 2023 | | |
| Deicide | 2023 | | |
| Mandapam | 2023 | 5 | 38 |

*హై లైట్ చేసిన కథలు వంగూరి ఫౌండేషన్ ఉగాది కథల పోటీల విజేతలు




# Stories and Cumulative stories
# Stories
Cumulative stories
40
30
20
10
0
1990
2000
2010
2020
Year

Point of View
God
I
Adugulona Adugu Vesi
Siberian Cranes
Guruvenamaha
Kovotti Deepam
Indian Book of World Records
Ekkadi Nunchi
Rest Area Stories - Spoon River
Akhilam Madhuram
Surprise Party
Marapurani Roju
Goda
Uber Driver
A-mara lokam
Deicide
14
You
3rd
Tragedy of Errors
Nenu Navaaru
Punching Bag
Dancing Bees
Loguttu
Amalner (Badyachi)
Gamyam Leni Prayanaalu
Tweet Tweet
Hamsa Geethikalu
Bhale manchi chowka beram
Gurthimpu
Vasudaika
Iru-ma
Kolabadda
Devaki Suthudu
Evaru Enduku
Dharavaahika Hatyalu
Vaa-nijyam
18

## Narration vs Protagonist




## Narrator - Magic Realism

